www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి


8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -3 గురువారం 3 ఏప్రిల్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -4 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts






# పనులు ఆపండి

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

- నేటికి వాయిదా వేసిన హైకోర్టు
- చెట్లను నరకవద్దని ఆదేశాలు

హైదరాబాద్,ఏప్రిల్2ప్రజావినికిడి: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరపున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. మిగతాది 2లో...

# వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**అనుకూలంగా 288...**

**వ్యతిరేకంగా 232 ఓట్లు**

- 14 గంటలకు పైగా సుదీర్ఘ సమావేశం
- తెల్లవారుజాము వరకూ చర్చ
- అధికార, విపక్షాల విమర్శలు, ప్రతి విమర్శలతో మార్మోగిన సభ
- ప్రభుత్వంపై ఆరోపణలను తిప్పికొట్టిన రిజిజు, అమిత్ షా
- మైనారిటీల హక్కులను హరిస్తున్నారని ప్రతిపక్షాల ధ్వజం



**న్యూ ఢిల్లీ ఏప్రిల్2ప్రజావినికిడి,**
సుదీర్ఘ సంవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు-2025కు లోక్సభ ఆమోదం తెలిపింది. విపక్ష ఇండియా కూటమి, ఎంఐఎం తదితర పక్షాల ఆరోపణలను, విమర్శలను అధికార పక్షం గట్టిగా తిప్పికొట్టింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు దీటుగా జవాబిచ్చారు. అధికార, విపక్ష సభ్యుల వాద ప్రతివాదాలతో సభ ప్రతిధ్వనించింది. బుధ వారం మధ్యాహ్నం నుంచి గురువారం తెల్లవారు జాము 2.15 గం.లు దాటే వరకూ చర్చ, ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంత రాలు వీగిపోయాయి. ఇటీవలి కాలంలో ఇంత సుదీర్ఘ సమయం పాటుమిగతా 2లో...

# నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

## రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు

## మెదక్, నిజామాబాద్ నేతలకు కెసిఆర్



గజ్వెల్ఏప్రిల్2ప్రజావినికిడి: భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమవేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు.ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ మిగతాది 2లో



# బిసి బిల్లును ఆమోదించకపోతే ధర్మ యుద్ధమే

- కేంద్రానికి రేవంత్ రెడ్డి వార్నింగ్ ..
- జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా
- బీసీల గొంతును వినిపించడానికే
- కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడి



న్యూ ఢిల్లీ ఏప్రిల్2ప్రజావినికిడి:
బీసీ రిజర్వేషన్ల కోసమే ఢిల్లీ కి వచ్చామని, తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు కేంద్రంలోని మోదీ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ బిల్లును ఆమోదించకపోతే 10 లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో ధర్మయుద్ధం చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు.ఇక ఈ విషయంపై ఇక ఢిల్లీకి రాబోమని అన్నారు. గల్లీలోనే పోరాటం చేస్తామని అన్నారు.విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ.ఆమోదించిన . బీసీ బిల్లును పార్లమెంట్ ఆమోదించి..మిగతాది 2లో...

# కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది..?

## :కిషన్‌రెడ్డి



ఏప్రిల్2ప్రజావినికిడి:
కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని చెప్పి తర్వాత మరచిపోయారని అన్నారు. ప్రజల నుంచి ముఖ్యంగా బీసీల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో మరో గత్యంతరం లేక 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభలో ఆమోదించారు తప్పితే, బీసీల బాగు కోరి కాదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీసీ సంక్షేమం కోసం ఏడాదికి రూ.20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బడ్జెట్‌లలోనూ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. మిగతాది 2లో

# నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా?

- నాలుగేళ్లు స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే
- కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా?
- రాజ్యాంగ సంరక్షణ కోర్టుల విధి కదా?
- ఫిరాయింపు ఎంఎల్ఎల అనర్హత పిటిషన్లపై
- ప్రశ్నలు సంధించిన సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్
- గవాయ్ ఉప ఎన్నికలు రావంటూ అసెంబ్లీలో
- సిఎం ప్రకటించడాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లిన
- పిటిషనర్ తరపు న్యాయవాది



హైదరాబాద్ ఏప్రిల్2ప్రజావినికిడి:
ఎంఎల్ఎల అనర్హత కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిం ది. ఎంఎల్ఎల అనర్హతపై నాలుగేళ్లు స్పీకర్ ఎ లాంటి చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూ స్తూ ఉండాల్సిందేనా? అంటూ సుప్రీం ప్రశ్నించింది. న్యాయస్థానాలు రాజ్యాంగ పరిరక్షకులు గా వ్యవహరిస్తాయని జస్టిస్ బిఆర్ గవాయ్ స్ప ష్టం చేసారు. ఈ కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీక ర్ తరపున సీనియర్ న్యాయవాది జస్టిస్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. మిగతాది 2లో

# ఎల్‌ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు




**హైదరాబాద్:** ఏప్రిల్2ప్రజావినికిడి:
లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ రాయితీ గడువును ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.ఎల్ఆర్ఎస్ రుసుమును 25 శాతం రాయితీతో చెల్లించేందుకు మార్చి 31వ తేదీ వరకు మొదట గడువు ఇచ్చింది. తాజాగా ఈ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించింది.రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ ఆశించిన స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి స్పందన ప్రభుత్వం అనుకున్నంతగా రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

# తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

## కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధం

## లేఖ విడుదల చేసిన మావోయిస్ట్ కేంద్ర కమిటీ



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)



లోక్ సభ భేటీ కొనసా గడం ఇదే ప్రథమం. బిల్లుకు ఎన్డీయే ప్రధాన భాగస్వామ్యపక్షాలైన తెదేపా, జేడీ(యు), శివసేన (శిందే), లోకనశక్తి పార్టీ (రామ్విలాస్) మద్దతి వ్వడంతో బాజపాలో ఉత్సాహం ఇనుమడించింది. మరోవైపు విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలుముక్తకంఠంతో బిల్లును వ్యతిరేకించాయి. తీవ్ర నిరసనను ప్రకటించిన ఎంఐఎం అదినేత అసదు ద్దీన్ ఒవైసీ తన చేతిలోని బిల్లు ప్రతిని చించివే శారు. వైకాపా కూడా బిల్లుకు ప్రతికూలంగానే స్పందించింది. చర్చ, ఆమోదం కోసం వక్ఫ్ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది..ప్రతిపక్షాల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అభిప్రాయాలు చెప్పే అధికారం లేకపోతే దాని ఉనికి అర్థరహితం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కమిటీలు రబ్బర్ స్టాంపులు కాదని, మార్పులను అంగీకరించకపోతే కమిటీకి అర్థం లేదని షా వ్యాఖ్యానించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా వక్ఫ్ సవరణ బిల్లు 2025పై మాట్లాడుతూ... ఎం.ఎన్. కౌల్ మరియు ఎస్.ఎల్. షక్థర్ రచించిన 'పార్లమెంటు యొక్క ఆచరణ మరియు విధానం' అనే ప్రామాణిక గ్రంథాన్ని ఉటంకించారు. కమిటీకి విస్తృత అధికారాలు ఉంటాయని, అది బిల్లును సవరించడమే కాకుండా పునర్నిర్మించగలదని స్పష్టం చేశారు. కమిటీ బిల్లు యొక్క సారాంశం మారకుండా దాని శీర్షికను మార్చవచ్చు లేదా సంక్షిప్త పేరును కూడా ఇవ్వవచ్చు అని స్పీకర్ తెలిపారు. గతంలో ఇతర కమిటీలు కూడా ఇలాంటి సవరణలు చేశాయని ఆయన గుర్తు చేశారు. గత సంవత్సరం పార్లమెంటులో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య ప్రవేశపెట్టిన ఈ బిల్లును పరిశీలన కోసం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఫిబ్రవరి 13న కమిటీ తన నివేదికను సమర్పించగా, ఫిబ్రవరి 19న క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, తమ ప్రతిపాదిత సవరణలను తిరస్కరించారని, తమ అసమ్మతి గళాలను నివేదిక నుండి తొలగించారని ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు. నివేదికల ప్రకారం, కమిటీ ఎన్డీఏ ఎంపీలు ప్రతిపాదించిన 14 మార్పులను అంగీకరించింది, అయితే ప్రతిపక్ష సభ్యులు సూచించిన 44 సవరణలను తిరస్కరించింది. చట్టానికి పేరు మార్చడం, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డుకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నియమించడానికి అనుమతించడం, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం ఇద్దరు ముస్లిమేతర సభ్యులను రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు నియమించే నిబంధన చేయడం, వివాదాస్పద ఆస్తి వక్ఫ్‌కు చెందినదా... లేదా ప్రభుత్వానికి చెందినదా అని నిర్ణయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడం, "వక్ఫ్ బై యూజర్" అనే భావనను తొలగించడం, చట్టం ప్రారంభమైన ఆరు నెలల్లోపు ప్రతి వక్ఫ్ ఆస్తిని కేంద్ర డేటాబేస్‌లో నమోదు చేయడం, ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమం అనే నిబంధనను తొలగించడం వంటి ముఖ్యమైన మార్పులు ఇందులో ఉన్నాయి.

# బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే ధర్మ యుద్ధమే

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు బీసీ సంఘాలు ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నేటి ఉదయం బీసీల పోరు గర్జన ప్రారంభమైంది..

ఈ గర్జనలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కులగణన చేపట్టొద్దంటూ తనపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఉన్నా ఆ పని చేశామని అన్నారు. స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా లెక్క తేలాలన్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టి తీసుకొచ్చామని అన్నారు. జనాభా తెలియకపోతే రిజర్వేషన్లు ఇచ్చేందుకు లేదని కోర్టులే చెప్పాయని తెలిపారు. దీంతో జనగణనతో పాటు కులగణన చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని అన్నారు. దానికి అనుగుణంగా సర్వే చేసి బిసిల లెక్కలు తేల్చామన్నారు..ఈ లెక్కల ప్రకారం బిసి వాటాకు అనుగుణంగా నిధులు, నియామకాలు, చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. బలహీనవర్గాల లెక్క తేల్చాలని మొరార్జీ దేశయ్ మండలి కమిషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 52 శాతం బలహీనవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండలి కమిషన్ ఆనాడే చెప్పిందన్నారు. అయితే, బీజేపీ కుట్ర చేసి మండలి కమిషన్‌కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర చేపట్టిందని గుర్తు చేశారు. బీసీల గొంత వినిపించేందుకే ఢిల్లీ లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. అసైన్డ్ చట్ట ద్వారా భూస్వాముల స్థలాలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. బీసీలను బలపరిచే ఆలోచనకు బీజేపీ పూర్తి వ్యతిరేకమని అన్నారు.

బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021లో జనాభా లెక్కలను వాయిదా వేశారని ఆరోపించారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో బలహీనవర్గాల లెక్క 56.36 శాతంగా తేల్చామని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కులగణన చేయలేదని సెటైర్లు వేశారు. రిజర్వేషన్లు పెంచడం కేంద్ర పరిధిలోని అంశమని.. ఆ విషయంపై బీజేపీ నేతలు స్పందించడం లేదని అన్నారు. అందుకే తాము ఢిల్లీలో ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. తమకు రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుతిస్తే.. 10 లక్షల మందితో సభ పెట్టి మోడీని సన్మానిస్తామని కామెంట్ చేశారు. దేశంలో రిజర్వేషన్లు పెంచుతారో లేదో ప్రధాని ఇష్టమని.. కానీ, తెలంగాణ రిజర్వేషన్లు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిని సఖ్యతలో కోరుతున్నామని, ఈ బిల్లును ఆమోదించకుంటే బిసిలతో కలసి ఎర్రకోటపై తమ జెండాఎగురవేస్తామని అన్నారు.. ఇప్పుడు రిజర్వేషన్ ల కోసం ఢిల్లీలో పోరు చేస్తున్నామని, ఇక భవిష్యత్ లో గల్లీ పోరుకు సిద్ధమవుతామని రేవంత్ తేల్చి చెప్పారు.బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగి ఈ ధర్నాలో 12 బీసీ సంఘాలకు చెందిన సుమారు1500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

అలాగే బీసీల పోరు గర్జనకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు.. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశు కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ సహా బీసీ ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్కు చెందిన బీసీ నేతలు కూడా ధర్నాలో పాలు పంచుకున్నారు. ఇక సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎన్ సి పి శరద్ పవార్ గ్రూప్ ఎంపి సుప్రియా సూలే తో పాలు 29 రాష్ట్రాల ఓబీసీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని బిసిలకు సంఘీభావం ప్రకటించారు.

# నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా?



ఇదివరకే బిఆర్ఎస్ ఎంఎల్ఎలు పాడి కౌశిక్ రెడ్డి, కెటిఆర్, బిజె పి నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి వారి తరఫు లాయ ర్ల వాదనలు విన్నది. అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింగ్వీ వాద న లు వినిపించనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ధర్మాసనం సమయం కేటాయించిం ది. బుధవారం విచారణలో ప్రతివాదులుగా ఉన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఎల్ఎల తరఫు వాదనలు సుప్రీంకోర్టు ధర్మాసనం విన్నది. స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవని, ఒకసారి ఆయన నిర్ణయం తీసుకున్నాకే న్యాయ సమీక్షకు అవకాశముంటుం దని ముకుల్ రోహిత్గీ కోర్టులో వాదించారు. స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పడం భావ్యం కాదని రోహత్గీ తెలిపారు. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయలేదని వాదనలు వినిపించారు. రోహిత్గీ వాదనలపైన స్పందించిన జస్టిస్ గవాయ్ ఆసక్తికర ప్రశ్నలు సంధించారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా అని ప్రశ్నించారు. ఈ మేరకు స్పీకర్‌కు విజ్ఞప్తి చేయడం లేదా ఆదేశించడమో చేయలేమా అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై రోహత్గీ స్పందిస్తూ ఎంఎల్ఎలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే న్యాయస్థానంలో పిటిషన్ వేశారన్నారు. ఒకదాని తర్వాత మరొక రిట్ పిటిషన్లు దాఖలు చేస్తూ వచ్చారని కనీసం పరిశీలించే అవకాశం కూడా లేకుండా పిటిషన్లు వేశారని వెల్లడించారు. ఫిరాయింపుపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని రోహత్గీ చెప్పారు. 2024 మార్చి 18న పిటిషనర్లు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారని, 2025 జనవరి 16న 10 మంది ఎంఎల్ఎలకు నోటీసులు జారీ చేసి స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారని ఆయన అని కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్లపై ఫిర్యాదులు ఇచ్చినా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎందుకు చర్యలు తీసుకోలేదని కోర్టు పలుమార్లు అసహనం వ్యక్తం చేసింది. ఉప ఎన్నికలు రావంటూ సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన అంశాన్ని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

## తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

### లేఖ విడుదల చేసిన మావోయిస్ట్ కేంద్ర కమిటీ

రాయపూర్,ఏప్రిల్2ప్రజావినికిడి: తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని,కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధంగా ఉన్నామని, మావోయిస్ట్ కేంద్ర కమిటీ లేఖ విడుదల చేసింది. దీనిని బట్టి చూస్తే ఇటీవలి వరుస ఎదురుదెబ్బలతో డీలాపడ్డ మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ– పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ– అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని ఆ లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ- ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## కామారెడ్డిడిక్లరేషన్ ఏమైంది..?

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర సర్వేలో బీసీల జనాభా 46 శాతం అని చెబుతున్నప్పుడు మీ మంత్రివర్గంలో 46 శాతం బీసీలు ఉన్నారా అని ప్రశ్నించారు.సగానికి పైగా ఉన్న బీసీలకు మీరిచ్చిన మంత్రి పదవులు రెండంటే రెండేనని, దీనిని బట్టే తెలుస్తుంది బీసీల మీద మీకు ఎంత ప్రేమ ఉందోనని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. బీసీ జాతీయ కమిషన్‌కు రాజ్యాంగబద్ధతను కల్పించింది మోదీ ప్రభుత్వమేనని తెలిపారు. మోదీ విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలనుంచి ప్రజల దృష్టి మళ్లించే రాజకీయ కుట్రలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు.

## నియోజకవర్గానికి లక్షమంది తరలింపు



(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు- చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

హైదరాబాద్:ఏప్రిల్2ప్రజావినికిడి: పర్వతగిరి మండలంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. బుదవారం పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల వ్యాప్తంగా 536 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావలసి ఉండగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తం 3 సెంటర్లలో పరీక్షలు జరగగా ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు. మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ 3 సెంటర్ల చీఫ్ సూపరెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఇన్విజీలేటర్లకు అభినందనలు తెలిపారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్‌సిగ్నల్

### ఆరు నెలల్లోనే రెండుఎయిర్‌పోర్టులకు అనుమతి - రోడ్లు, భవనాలశాఖ మంత్రికోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్:ఏప్రిల్2ప్రజావినికిడి: ఆదిలాబాద్ జిల్లాలో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పో ర్టుకు అనుమతులు సాధించిన సంగతి తె లిసిందే. అనతికాలంలోనే అదనంగా ఆదిలాబాద్‌కు ఎయిర్ పోర్ట్ మంజూరుకావ డం గమనార్హం. ఈ విషయాన్ని రోడ్లు భ వనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రె డ్డి అధికారికంగా వెల్లడిస్తూ ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ప్రత్యకంగా శుభాకాంక్ష లు తెలియజేశారు. ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సంబంధించి పౌరవిమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకారం తెలిపినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణలో ఏయిర్‌పోర్టుల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కృషితో మామునూర్, నేడు ఆదిలాబాద్ ఎయిర్ పోర్టులకు అనుమతుల మంజూరులో సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడులకు మంత్రి కోమటిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కేవలం ఆరు నెలల స్వల్పవ్యవధిలోనే రెండు ఎయిర్ పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి అభివర్ణించారు.

ముమ్మందు వాయుసేన శిక్షణ కేంద్రం

ఆదిలాబాద్ జిల్లాలో భవిష్యత్తులో వాయిసేన శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నట్లు భారత వాయుసేన నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అందిన లేఖలో పేర్కొన్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. అదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ 18వ తేదీన చేసిన అభ్యర్థనకు భారత వాయుసేన అధికారులు సముఖతవ్యక్తం చేయడంతో పాటు అక్కడే భవిష్యత్తులో వాయుసేన శిక్షణా కేంద్రం ఏర్పాటును పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపారని మంత్రి వెల్లడించారు. పౌర విమాన సేవలను ప్రారంభించేందుకు కావాల్సిన అనుమతులు మంజూరు చేస్తున్నట్లు వాయుసేన అధికారులు లేఖ ద్వారా తెలిపినట్లు ఆయన వివరించారు.

# మరో 15 రోజుల్లో ఎస్ఎల్ బిసీ సహాయక చర్యలు పూర్తి.

**పగలు రాత్రి తేడాలేకుండా సహాయక చర్యలు.**

**మృతుల కుటుంబాలకు త్వరలో నష్టపరిహారం..**

**రెండున్నర ఏళ్లలో ఈ కాలువ ద్వారా రైతులకు సాగునీరు..**

**రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**





**ప్రజావినికిడి,(హైదరాబాద్):** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ( ఎస్.ఎల్. బి. సి) టన్నెల్‌లో జరిగిన ప్రమాదానికి సంబంధించి మరో 10 -15 రోజులలో సహాయక చర్యలు పూర్తవుతాయని, నల్గొండ - ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే కృష్ణానదీ జలాలు మరో రెండున్నర సంవత్సరాలలో అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.
ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాదస్థలాన్ని పరిశీలించిన అనంతరం శ్రీశైలంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు టన్నెల్‌లో సహాయక చర్యలు వేగంగా సాగుతున్నాయని , మరో 105 -110 మీటర్ల మేర త్రవ్వకాలు పూర్తయితే సమస్య ఓ కొలిక్కి వస్తుందని తెలిపారు.ప్రమాదం జరిగిన ప్రాంతంలో 250 మీటర్ల మేర రాయి,బంకమన్ను కారణంగా అడ్డంకి ఏర్పడింది.గడచిన 40 రోజులుగా 700-800 మంది వివిధ సంస్థలకు చెందిన నిపుణులు పగలు రాత్రి అధికారుల పర్యవేక్షణలో పనిచేశారు.ప్రస్తుతం 550-560 మంది అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. టన్నెల్ లో భారీ డ్రిల్లింగ్ యంత్రానికి ఇనుము,ఇతర వస్తువులు అతుక్కుపోవడం వలన అక్కడ బురద తొలగింపు కష్టసాధ్యంగా, ప్రమాదకరంగా మారింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన సహాయక చర్యలు చేపట్టేవారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశాం.కలెక్టర్,ప్రత్యేక పర్యవేక్షణాధికారి శివశంకర్ లోతేటి, విపత్తు నిర్వహణాధికారి,ఎస్పీ తదితరులు అన్ని వేళలా అందుబాటులో ఉండేలా సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఈ సంఘటనలో ఇంతవరకు ఇరువురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగలిన వారి కుటుంబాలకు నష్టపరిహారం అందేలా కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి.ఈ ప్రమాదం నేపథ్యంలో టన్నెల తవ్వకం సందర్భంగా భవిష్యత్‌లో ఎటువంటి నష్టాలు వాటిల్లకుండా సంపూర్ణ చర్యలు చేపడతాం. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆలోచనలతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ద్వారా ఈ ఇందిరమ్మ పభుత్వ హాయాంలోనే సాగునీటిని అందిస్తాం
ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాదం జరిగింది. ఎనిమిది మంది కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. సొరంగంలో కూలిన రాళ్లు,టీబీఎం విడిభాగాలను వెల్డింగ్ చేసి బయటకు తీస్తున్నారు, ఎప్పటికప్పుడు అక్కడ పేరుకున్న మట్టి,రాళ్ల దిబ్బలు,పూడిక,ఊట నీటిని బయటకు తొలిగిస్తున్నారు. ఇన్లెట్ వైపు నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినందున గాలి,వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా సాగుతోంది.
ఏదిఏమైనా ఈ సంఘటనలో ప్రాణ నష్టం జరగడం దురదృష్టకరమని మంత్రి పొంగులేటి విచారం వ్యక్తం చేశారు.ఇలా ఉండగా పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి సతీ సమేతంగా శ్రీశైలం భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

# పోరాట యోధుడు సర్వాయి పాపన్న

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం రోజు ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,17వ శతాబ్దంలో జన్మించిన సర్వాయి పాపన్నగౌడ్ కులవృత్తి చేసుకుంటూ జీవించేవాడని చెప్పారు.తురుష్క, మొగలుల పాలనలో సైనికుల ఆగడాలను ఎదిరించి గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, సహచర ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,శ్రీహరి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బీర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బజరంగ్ దళ్ నగర సంయోజక్ గా కుమ్మరి వినయ్ కుమార్

**సహ సంయోజక్ గా కుర్వగడ్డ భాను - బజరంగ్ దళ్ నగర కమిటీ నిర్ణయం**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** బుధవారం రోజు విశ్వహిందూ పరిషత్ , బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ బజరంగ్ దళ్ నగర కమిటీని నిర్ణయించడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ విభాగ్ సహకార్యదర్శి మఠం రాచయ్య,బజరంగ్ దళ్ విభాగ్ సంయోజక్ గూడెం రమేష్,నాగిళ్ల ప్రభాకర్ విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు ఏముల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో షాద్ నగర్ బజరంగ్ దళ్ నగర సంయోజక్ గా కుమ్మరి వినయ్ కుమార్, సహ సంయోజక్ గా కుర్వగడ్డ భాను ని, విద్యార్థి ప్రముఖ్ గా కొక్కు రాము,కొక్కు గణేష్, గోరక్ష సహ ప్రముఖ్ గా ప్రేమ్ కుమార్ విశ్వనాథ్ ని నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ నగర ప్రధాన కార్యదర్శి వాద్యాల హృషీకేశ్ మరియు మల్లికార్జున అప్ప,బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పంటల సస్యరక్షణ సలహాలు,సూచనలు

**చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్**



**ప్రజావినికిడి,(మందమర్రి):ఏప్రిల్ 02,**
మందమర్రి మండలం సండ్రోనిపల్లి గ్రామం వద్ద రైతులతో మాట్లాడిన ఏడీఏ ప్రసాద్, వివిధ పంటల సాగులో రైతులు విరివిగా సాంకేతిక పరమైన సలహాలు కేవలం వ్యవసాయ అధికారుల నుండి మాత్రమే పొందాలని అదే వివిధ పంటల సస్యరక్షణ చర్యల్లో సలహాలు, సూచనలు అందించడానికి వ్యవసాయ అధికారులు అన్ని వేళలా అందుబాటులో ఉంటారని, రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన రైతు బంధు,రైతు బీమా,రైతు రుణమాఫీ తదితర పథకాలతో పాటు ప్రతి సీజన్ లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా అమలు చేయబడే డిజిటల్ పంటల నమోదుకు రైతులు సహకరించాలని,కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం లబ్ది పొందుటలో ఏవైనా ఇబ్బందులు ఉంటే మండల పరిధిలోని అధికారులను సంప్రదించాలని,పంట మార్పిడికి రైతులు సహకరించాలని కోరుతూ పంట మార్పిడి ద్వారా భూసారం కాపాడుకోవడమే కాకుండా చీడ పీడలకు ఆవాసం కాకుండా పంటలను కాపాడుకోవచ్చని, ఆహార ధాన్యాల కొరతను అధిగమించవచ్చునని తెలిపారు.తర్వాత ఆయిల్ పామ్ పంట ప్రయోజనాల గురించి అడవి పందుల బారి నుండి పంటలను కాపాడుకొను విధానాల పైన అడవి పందుల గురించి అవగాహన కల్పించారు.వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి,కనకరాజు లతో పాటు రైతులు ఐలయ్య,రాజిరెడ్డి, లింగారెడ్డి,గోలెం మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకి గోటి తలంబ్రాలు..



**ప్రజావినికిడి,(మంచిర్యాల):ఏప్రిల్ 2:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం బెజ్జాల గ్రామంలో భద్రాద్రి రామయ్య కు గోటితో తలంబ్రాలు ఒలిచే కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు.శ్రీ రామ నవమి సందర్భంగా భద్రాద్రి సీతా సమేత శ్రీ రామ చంద్ర ప్రభువుల వారి కళ్యాణానికి తమ స్వహస్తాలతో తలంబ్రాలు ఒలిచి అందించే భాగ్యం కలగడం తమ పూర్వ జన్మ సుకృతం అని,మాపైన,మా గ్రామం పైన భద్రాద్రి రాముల వారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని భావిస్తున్నామని మహిళలు తెలిపారు.

# ఐఎన్టిఎస్ఓ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన షాద్ నగర్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు

**విద్యార్థులకు బహుమతులు అందజేసిన పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గత కొన్ని నెలల క్రితం ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలను నిర్వహించడం జరిగింది.ఈపరీక్షలో 237 మంది విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచారు. ఇందులో ఆరో తరగతి చదువుతున్న జీ. ప్రవళిక విద్యార్థికి గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ సొంతం చేసుకున్నారు, 9వ తరగతి చదువుతున్న మోక్షిత్ ట్యాబ్ ను సొంతం చేసుకున్నాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు అన్ని రంగాలలో ముందుండాలని కేవలం చదువు ఒకటే కాదు ఇలాంటి పోటీ పరీక్షలను కూడా నిర్వహించాలని తన అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్,డీన్ వీర కృష్ణ, సి బ్యాచ్ ఇంచార్జ్ సైదులు,ప్రైమరీ ఇంచార్జ్ విజయలక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



ప్రజావినికిడి,(మంచిర్యాల):ఏప్రిల్ 2, జన్నారం, బడుగు బలహీన వర్గాల కు రాజ్యాధికారమే లక్ష్యం గా చివరి వరకు పోరాటం చేసిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి ని మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా లర్పించారు.ఈ కార్యక్రమం లో గౌడ సంఘం మండల అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, మోకు దెబ్బ మాజీ జిల్లా అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్,అంబేద్కర్ సంఘ%శీ% మండల అధ్యక్షులు సిటీమల భరత్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు మామిడి పెల్లి ఇందయ్య,బీసీ సంఘ%శీ% జిల్లా నాయకులు కోడూరి చంద్రయ్య,కడార్ల నర్సయ్య,రాగుల శంకర్,సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# భూములు అమ్మితే ఖబర్ధార్..

**మేము రక్షణగా ఉంటాం:ఎంపి ఈటల**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్‌సియూ) భూముల జోలికి వస్తే ఖబర్ధార్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ హెచ్చరించారు. ఆ భూములకు తాము రక్షణగా ఉంటామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా ఢిల్లీలో బుధవారం భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ సభ్యులంతా ధర్నా నిర్వహించారు. విద్యార్థులకు సంఘీభావంగా బిజెపి శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలందరూ కూడా ఢిల్లీకి వచ్చారు. అంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల బలిదానంతో వచ్చిన భూముల అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 1969లో మా రాష్ట్రం మాకు కావాలని తెలంగాణ సమాజం, విద్యార్థిలోకం ఆనాడు ఉద్యమాలు చేసిందని తెలిపారు.

# విప్లవ వీరుడా.. అందుకో నివాళి..

**తరతరాలకు తరగని స్ఫూర్తి ప్రదాత శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్..**

**యువజన సంఘం అధ్యక్షులు ఎడ్ల శ్రీకాంత్ గౌడ్..**

**షాద్ నగర్ లో ఘనంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ ఆత్మ బలిదాన్ దివస్ (వర్ధంతి) వేడుకలు..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తొలి తెలుగు తేజం. గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించిన ధీశాలి.ఔరంగజేబుకే ముచ్చమటలు పట్టించిన పోరాట యోధుడు. పేదల పాలిట ఆపద్బాంధవుడు. సమసమాజ స్థాపన సాధనకు ప్రాణాలను పణంగా పెట్టిన వీరుడు.రాజరికంలో వికసించిన సామ్యవాద గొంతుక సర్దార్ సర్వాయి పాపన్న. నేడు ఆయన 315వ . ఆత్మ బలిదాన్ దివస్ (వర్ధంతి) ఈ సందర్భంగా ఆ మహావీరుడి యాదిలో..!
గోల్కొండ ఖిల్లాపై విజయ పతాకాన్ని ఎగురేయడమే లక్ష్యంగా తుదివరకు పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్. జన హృదయంలో అతనొక సర్దార్.చాకలి సర్వన్న, మాసన్న,కుమ్మరి గోవిందు,జక్కుల పెరుమాళ్లు,దూదేకుల పీరు,కొత్వాల్ మీరు సాహెబ్...వీరంతా ఆయన ప్రధాన అనుచరులు.పన్నెండు మందితో మొదలైన ఆ పోరాటం,పన్నెండు వేల మంది సైన్యంగా అవతరించింది. అదంతా పాపన్న నాయకత్వంలో రూపొందిన సైన్యమే. “అమ్మా! తాటిచెట్టు ఎక్కను. లొట్టి పట్టను. గోల్కొండ పాలనా పగ్గాలు పట్టడమే నా జీవిత ఆశయం” అని తన తల్లి సర్వమ్మకు పాపన్న మాటిచ్చినట్లు చారిత్రక అధ్యయనకారుల రచనల ద్వారా వెల్లడవుతుంది. “గోల్కొండ కోటను ఏడు గడియలు పాలించాడు. కుతుబ్‌షాహీ రాజ్యాన్ని ఓడించిన ఔరంగజేబు 1687లో గోల్కొండ రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నాడు.అదే సమయంలో ప్రాంతాల వారీగా జాగిర్దారు, సుబేదారుల పదవుల్లో తన మనుషులను నియమించి, వాళ్లకు పరిపాలనా బాధ్యతలు అప్పగించాడు మొగల్ చక్రవర్తి. జాగిర్దార్లు, పాలనాధికారుల దౌర్జన్యాలకు అడ్డూ అదుపూ లేకుండా సాగాయి. పేద, సామాన్య ప్రజల నుంచి విపరీతంగా పన్ను వసూలు చేయడం పెచ్చుమీరింది. అధికారంలో ఉన్నవాళ్ల ఆగడాలు పెరిగాయి. పేదల కష్టాలు, కడగండ్లను చూసి చలించిన సర్వాయి పాపన్న పెత్తందారీలపై ధిక్కార బావుటా ఎగురవేశాడు. సైన్యాన్ని కూడగట్టి గెరిల్లా పోరాటం ద్వారా తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడు. భువనగిరి కోటను వశం చేసుకొని సుమారు రెండు దశాబ్దాల పాటు ఏలాడు.లొట్టిపట్టే చేతితో ఆయుధం ధరించి రాచరికంలో సామ్యవాద సమాజాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నించాడు. పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలీకుడు కూడా..రాజవంశీకులే రాజ్యాధికారం చేపడతారనే నానుడిని చెరిపేసి, చరిత్రలో మహావీరుడిగా చిరస్మరణీయుడిగా మిగిలాడు. మొగలాయిలకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న 1709లో కన్నుమూశారు. ఆయన మరణంపై పలు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. శత్రువుల చేతిలో కన్నుమూయడాన్ని అవమానంగా భావించిన పాపన్న తన బాకుతో తానే శిరచ్ఛేదనం చేసుకున్నాడని ప్రచారంలో ఉంది. దక్కన్ రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి గోల్కొండ ఖిల్లాపై స్వతంత్ర్య బావుటా ఎగరేసిన సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకం. సమకాలీన రాజకీయాలకూ ఆయన ధిక్కార బాట ఆదర్శనీయం.ఈ కార్యక్రమం లో ఎడ్ల శ్రీకాంత్ గౌడ్, కనం ప్రేమ్ కుమార్ గౌడ్, పీర్లగూడెం అభిలాష్ గౌడ్,బంటారం మహేష్ గౌడ్, కంది రఘు గౌడ్,పోలేపల్లి సందీప్ గౌడ్,మొగిలిగిద్ద కార్తీక్ గౌడ్,పోలేపల్లి ప్రవీణ్ గౌడ్,అనిమి రఘు గౌడ్,పెండ్లి మడుగు వంశీ గౌడ్, గౌతపురం శ్రీకాంత్ గౌడ్, పెంటమిది శివశంకర్ గౌడ్,బాదేపల్లి గోపాల్ గౌడ్,ఎదిరే ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి పంది దాడిలో ఒకరి కి గాయాలు



**(మంచిర్యాల): జన్నారం,ఎప్రిల్ 02,**
అడవి పంది దాడిలో మండలం లోని పోనకల్ గ్రామనికి చెందిన చిరివేణి కిషన్ అనే వ్యక్తి తీవ్రంగా గాయ పడ్డారు. బుధవారం ఉదయం పొనకల్ గ్రామ శివారులోని పంట పొలంకు నీరు పెట్టేందుకు వెల్లిన కిషన్ పై ఒక్కసారిగా అడవి పంది దాడి చేసిందని భయంతో కిషన్ అరవడంతో దగ్గరలో ఉన్న మరో వ్యక్తి అక్కడికి రావడంతో, పంది పారిపోయిందని బాధితుడు తెలిపారు. ఈ దాడిలో కిషన్ కుడి భుజం,కుడి కన్ను క్రింద గాయమై%శీ%ది. కిషన్ ను వెంటనే జన్నారంలోని హాస్పిటల్ లో చికిత్స చేయించిన అనంతరం మెరుగుయిన చికిత్స కొరకు మంచిర్యాల్ ప్రభుత్వ ఆస్పత్రికు తరలించారు.

# దేశ వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి..




ప్రజావినికిడి,(ఢిల్లీ) :
చేస్తూ దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో బీసీల పోరు గర్జన మహా ధర్నా చేయడం జరిగింది.తెలంగాణ పిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ బిసి మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, దేవాదాయ మంత్రి వర్యులు కొండాసురేఖ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు బీసీల కుల సంఘాల నుండి వడ్డెర సంఘం తెలంగాణ లక్ష్య సాధనరాష్ట్ర అధ్యక్షులు ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ రాజు మహా ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ,దేశ వ్యాప్తంగా కుల గణన జరుగాలని జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి దక్కాలని డిమాండ్ చేశారు.వడ్డెర సంఘం తెలంగాణ గన్ను దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ట్రస్ట్ వైస్ చైర్మన్ ఎత్తరి అంతయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక ఎన్నికల విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలోఆమోదించిన బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జెరిపేటి రాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.రాష్ట్రమంత్రులు బిసి మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎంపీలు ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ,తమిళనాడు ఎంపీ కన్నుమలి, మహారాష్ట్ర ఎంపీ శరత్ పవర్ కూతురు అనిల్ కుమార్ యాదవ్, శ్రీనివాస్ పీర్లపల్లి శంకర్,వడ్డెర సంఘం లక్ష్య సాధన అధ్యక్షుడు జరిపెటి సత్యనారాయణ రాజు, వడ్డెర సంఘం తెలంగాణ(గన్ను దెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య, వడ్డెర సంఘం నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## రోడ్డు నియమాలను వాహనదారుడు పాటించాలి

### -జన్నారం ఎస్ఐ రాజ వర్ధన్



**ప్రజావినికిది, (మంచిర్యాల): ఏప్రిల్ 2,:**జన్నారం,రోడ్డు వెంట వాహనం నడిపేటప్పుడు వాహనదారుడు నియమాలను పాటించాలని, వాహనదారులకు అవగాహన కార్యక్రమం జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ నిర్వహించారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని ధర్మారం చౌరస్తా వద్ద పోలీసు తో కలిసి వాహనాలను ఎస్ఐ తనిఖీ చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి వాహనదారుడు భాగస్వామ్యులు కావాలని ఆయన తెలిపారు. మైనర్లు, కంటి చూపు సరిగా కనబడని వారు వాహనాలను రోడ్డుపై నడిపి రోడ్డు ప్రమాదాలకు కారణం కాకూడదని ఆయన అన్నారు.రోడ్డు వెంట డ్రైవింగ్ చేసే సమయంలో వాహనదారుడు లైసెన్స్,ఆర్ సి, ఇన్సూరెన్స్,లాంటి కాగితాలను వెంట ఉంచుకోవాలని ఎస్ఐ సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి హాస్పిటల్ బ్యాక్ సైడ్ బస్ డిపో రోడ్ లో రాఘవేంద్ర నగర్ లోని ది మాస్టర్ మైండ్ స్కూల్లో, ఘనంగా యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే







ప్రజావినికిడి,(హయత్ నగర్):
హయత్ నగర్ సమీపంలోని కృష్ణవేణి హాస్పిటల్ బ్యాక్ సైడ్ బస్ డిపో రోడ్ లో రాఘవేంద్ర నగర్ లోని ది మాస్టర్ మైండ్ స్కూల్లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ రాజు సంగని హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నతనం నుంచే విద్యకు ప్రాధాన్యత ఇస్తే భవిష్యత్తులో పిల్లలు గొప్ప స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ కే.సంధ్యారాణి మాట్లాడుతూ, విద్యార్థులు ఈ స్థాయికి చేరుకోవడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు. పిల్లలకు మెరుగైన భవిష్యత్తు కోసం స్కూల్ తరఫున విశేషమైన శ్రమ పడుతున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాడుగుల మండలం రంగారెడ్డి జిల్లా మాజీ సింగిల్ విండో చైర్మన్ కి"శే"బొజ్జ మోహన్ రెడ్డి ప్రథమ వర్ధంతి



ప్రజావినికిడి,(హైదరాబాద్): హైదరాబాద్ లోని హస్తినాపురం ఈదులకంటి గార్డెన్స్ లో మాడ్గుల మండలం రంగారెడ్డి జిల్లా మాజీ సింగిల్ విండో చైర్మన్ కి " శే " బొజ్జ మోహన్ రెడ్డి గారి ప్రథమ వర్ధంతి వేడుకల్లో అభ్యుదయ ఫౌండేషన్ చైర్మెన్ ముఖ్యమంత్రి మామ గారైన శ్రీ సూదిని పద్మారెడ్డి,మోహన్ రెడ్డి కుమారుడు బొజ్జ వెంకటేశ్వరా రెడ్డి,తో కలిసి పాల్గొన జెల్ల రమేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు, అన్నీపాక మహేష్, జింకలా భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## చైన్ మెన్ నాగయ్య సహకారంతో

# అక్రమ నిర్మాణాల జోరు..

**అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ సహకారం..**

**ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొడుతున్న అధికారులు..**

**జోనల్ కమిషనర్ రవి కిరణ్ ఆదేశాలను లెక్కచేయని టౌన్ ప్లానింగ్ ఏసిపి..**

**ఫిర్యాదు చేసిన చర్యలు ఉండవు ఓన్లీ సెటిల్మెంట్లే...**





**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):**
సికింద్రాబాద్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై జనార్ కమిషనర్ రవి కిరణ్ ఆగ్రహం వ్యక్తం చేసిన బేగంపేట సికింద్రాబాద్ సర్కిల్ ఏసిపి డిసిపిలు లెక్క చేయకపోవడం విడ్డూరంగా మారింది. మెమొరీ జారీ చేసిన అధికారుల అవినీతిలో మాత్రం మార్పు రాలేదని మామూలు తీసుకొని అధికారుల ఆదేశాల సైతం లెక్కచేయని దృష్టికి ఇక్కడ నెలకొన్నదని స్థానికులు మండిపడుతున్నారు.
సికింద్రాబాద్ జోనల్ సర్కిల్లో అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులకు జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చూసీచూడనట్టుగా వివరిస్తున్నారని ఫిర్యాదుదారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అధికారులు,సిబ్బంది జేబుల్లో కాసులు వేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ పరిధిలో ఐదు డివిజన్లో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని వివిధ దినపత్రికల్లో కథనాలు ప్రచురించిన ప్రజలు అధికారులకు తెలిపిన చూసి చూడనట్టు ఉంటున్నారని దీని వెనక లంచాలే కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నా కూడా అక్రమ నిర్మాణాలను అధికారులు ప్రోచేస్తున్నారంటే మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కి ఈ అక్రమ నిర్మాణాల గురించి ట్విట్టర్లో సీఎంఓ ఆఫీస్ కి ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదంటే అక్రమ నిర్మాణాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందా.? అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.
సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలు చేపడితే వెంటనే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించిన ఎక్కడ కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులపై కేసులు పెట్టడం గాని అక్రమ నిర్మాణాలను కూల్చడం కానీ చేయకుండా టౌన్ ప్లానింగ్ అధికారులకు కావలసిన సొమ్మును వారి చేబుల్లో వేసుకుంటూ అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.

### సెక్షన్ ఆఫీసర్ ఏసీపీ సహకారంతో..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతోంది. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చైన్ మెన్ లు భారీగా అవినీతికి పాల్పడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. దానికి తోడు సెక్షన్ ఆఫీసర్,ఏసిపి బాల శ్రీనివాస్ సహకారంతో అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు.ఏసిపి ఇన్చార్జ్ కావడంతో పూర్తి బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వహిస్తున్నారని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

### మెట్టుగూడ డివిజన్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు..

మెట్టుగూడ డివిజన్ పరిధిలో పక్కింటి నెంబర్12%-7-%51 అక్రమ నిర్మాణం, పక్కింటి నెంబర్ 12%-7-%2 /34 ఏ అయిదు అంతస్థులు అక్రమ నిర్మాణం,కేశవ నగర్ లోని ఎదురింటి నెంబర్ 12%-7-%112/86 భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఇప్పటివరకు నోటీసులు జారీ చేయకుండా కేవలం లంచాల పైనే అధికారులు సిబ్బంది పని కానిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. వివరణ కోసం చైన్ మెన్,సెక్షన్ ఆఫీసర్ ఏసీపి లకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తరని పూర్తిగా అవినీతిమయమైన సికింద్రాబాద్ సర్కిల్ సిబ్బంది,అధికారులపై జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.చైన్ మెన్ లు దశాబ్దాలుగా ఇదే జోన్ లో ఉంటూ అక్రమ సంపాదనతో కోట్లకు పడగలెత్తారని వీళ్ళపై ఏసీబీ దాడులు చేపిస్తే భారీ తిమింగలాలు బయటపడతాయని స్థానికులు తెలుపుతున్నారు. కేవలం చిన్నపాటి ఉద్యోగంలోనే ఇంత భారీగా అక్రమాస్తులు సంపాదిస్తే ఇక సెక్షన్ ఆఫీసర్లు,ఏసీపీలు, డీసీపీలు ఎంత భారీ స్థాయిలో కోట్లు కొల్లగొట్టారో ఉన్నత అధికారులకే తెలియాలి.ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతోనే జిహెచ్ఎంసి పూర్తిగా అవినీతిమయమైందని ఇందులో విజిలెన్స్ విభాగం ఉన్న నిరుపయోగమని వాళ్లు కూడా అవినీతి అధికారులకు పూర్తిగా సహకరిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు జోరుగా ఉన్నాయి.ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకొని ఎసిబి విచారణకు ఆదేశించాలని స్థానికులు కోరుతున్నారు.



## 219 కోట్ల రూపాయల ట్రైకార్ బకాయి రుణాలు వెంటనే విడుదల చేయాలి...

### గిరిజన సంఘాల జేఏసీ డిమాండ్..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ట్రైకార్ బకాయి రుణాలు 219 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ నాయక్ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మూడావత్ గోపి నాయక్ ల అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ ధర్మానాయక్,ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాణాపురం రఘు, ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కండాల వెంకటేశ్,గిరిజన సమాఖ్య రాష్ట్ర సీనియర్ నాయకులు శంకర్ నాయక్,గిరిజన సంఘాల నాయకులు మేడ సుశీల,బానోత్ భిక్షునాయక్,మూడావత్ లోక్య నాయక్,కె. కృష్ణ నాయక్, సభావట్ రవి నాయక్,పి.శివ నాయక్,వడిత్య సరిలాల్ నాయక్, రమావత్ చత్రునాయక్,జాటోత్ రెడ్యా నాయక్, ఉపేంద్ర,రాధిక, జె.బీరయ్య,జె.వీరన్న, వనం నాగయ్య,జె. శీను,జె.అర్జున్,వనం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు సంబంధించిన ట్రైకార్ 2019- 2020 -2021 లో 30 వేల మంది లబ్ధిదారులకు గత ప్రభుత్వం గుర్తించి 219 కోట్ల రూపాయల నిధులు కేటాయించి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న ఈ నిధులు నేటికీ విడుదల చేయకుండా ప్రభుత్వం గిరిజనులకు ఇబ్బంది చేస్తున్నారని వెంటనే గిరిజనుల కేటాయించిన 219 కోట్ల రూపాయల బకాయి రుణాలను విడుదల చేసి గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ 30 వేల మంది లబ్ధిదారులు ఇతర ఏ రుణాలకు దరఖాస్తు చేసినా ఆన్ లైన్ లో రిజెక్ట్ అవుతున్నాయని ప్రభుత్వం సత్వరమే 219 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి ఈ 30 వేల మంది లబ్ధిదారులకు మేలు చేకూర్చి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని పేర్కొన్నారు.గత పాలకు ప్రభుత్వం ఈ నిధుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే నేటి అధికార పక్షం అధికారంలోకి రాగానే ట్రైకార్లో బకాయి ఉన్న నిధులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వెంటనే 219 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని లేకపోతే లబ్ధిదారులతో రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులను సమీకరించి మాసబ్ ట్యాంక్ లో గల గిరిజన సంక్షేమ భవన్ లో ఏప్రిల్ 7వ తేదీన ముట్టడిస్తామని తెలిపారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ప్రయత్నం చేస్తున్న,విద్యార్థులకు భారత జాతీయ మహిళా సమాఖ్య సంపూర్ణ మద్దతు..

### రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి పైమీద..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
విద్యార్థులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఐ నాయకులను అక్రమ అరెస్టు లను ఖండిస్తున్నాము అట్లాగే విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయం ఈరోజు 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టిన ప్రభుత్వం ముందే తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది ఉన్న ప్రభుత్వ భూములను ఇలా అమ్ముకుంటూ పోతే రాబోయే భవిష్యత్తు తరాలకు మధ్యతరగతి కుటుంబాలకు అనేక సమస్యలు ఎదురవుతాయి ముందే హైదరాబాదులో జనసాంద్రత ఎక్కువ ఉన్న స్థలాలను ఇలా అమ్ముకుంటే హైదరాబాదులో కాలుష్యం ఊపిరాడలేని పరిస్థితులు భవిష్యత్తులో గమనిస్తాం కార్పొరేట్ కంపెనీలకు భూములను దారా దత్తం చేస్తుంటే న్యాయమైన పోరాటం చేస్తున్న విద్యార్థులపై అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు కరెక్ట్ ప్రజా పాలన ప్రజలకు వ్యతిరేక పాలనగా మారిన వైనం అడవులను చెట్లను కాపాడవలసిన బాధ్యత,ప్రభుత్వా నీదే,ప్రైవేటు కంపెనీల పేరుతో వందల ఎకరాల అడవులను ధ్వంసం చేసే పనిలో పడ్డ ప్రభుత్వం వీటిని ఖండిస్తున్నాం అని అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# శ్రావణ్ అగ్రికల్చర్ ల్యాండ్స్ కార్యాలయం ప్రారంభోత్సవం

**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**యాజమాన్యానికి ప్రత్యేక శుభాభినందనలు తెలియజేసిన ఎమ్మెల్సీ**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పట్టణంలోని పరిగి రోడ్ లోగల శ్రావణ్ అగ్రికల్చర్ ల్యాండ్స్ రియల్ ఎస్టేట్ కార్యాలయ ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని యాజమాన్యం సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ శ్రవణ్ అగ్రికల్చరల్ ల్యాండ్స్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నీతి నిజాయితీ నిబద్ధతతో కూడిన వ్యాపారం చేయాలని, వ్యవసాయ ఉపయోగమైన భూములకు సంబంధించి ఎన్నో అవంతరాలు ఉంటాయని,, వాటన్నింటినీ సరిచూసుకొని వినియోగదారులు గాని,ఇటు యాజమాన్యం కానీ నష్టపోకుండా వ్యాపారం చేయాలని, రియల్ ఎస్టేట్ వ్యాపారం కొద్దిగా ప్రయాసతో కూడుకున్న పని అని,జాగ్రత్తగా ఆచితూచి అడుగు వేస్తే ఆ వ్యాపారంలో కూడా మంచి లాభాలు గడించవచ్చని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రియల్ ఎస్టేట్ యాజమాన్యానికి సూచించారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభిస్తున్న యాజమాన్యానికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో యజమాని శ్రవణ్, రాజశేఖర్ రెడ్డి,దినేష్ సాగర్,శివా చారి తదితరులు పాల్గొన్నారు.

# మాపై ఆధిపత్యం వద్దు.. గల్లీలోకి రావాల్సిందే..

**ప్రధానిపై సీఎం రేవంత్ కామెంట్స్..**

**మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి?**

**ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జన..**

**పోరు గర్జనలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**



ప్రజావినికిడి,(న్యూఢిల్లీ):
న్యూఢిల్లీ ఏప్రిల్ 2: బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు.అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు.

**రాహుల్ మాట ప్రకారం**

బీసీలకు 42% రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు.స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ,విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు.

**అయిననూ హస్తిన పోయి రావలె**

'మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం.మీ (మోదీ) రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు,రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు.అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడింది. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు 'అయిననూ హస్తిన పోయి రావలె' అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు.నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే.చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని..మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య,ప్రకాష్ గౌడ్,ఎమ్మెల్సీ కోదండరాం,విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

# అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును ఛేదించిన పోలీసులు

**వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర**

**పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త**

**విచారణలో విస్తుపోయే నిజాలు**



హైదరాబాద్: **ఏప్రిల్ 02,**ప్రజావినికిడి:
వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు చేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం బయటపడింది. రజితతోపాటు ఆమె ప్రియుడూ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఆమెకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ధీరత్వానికి ప్రతీక : కేటీఆర్



హైదరాబాద్: హైదరాబాద్: **ఏప్రిల్ 02,**ప్రజావినికిడి: తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కేటీఆర్ నివాళులర్పించారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని చాటడానికి ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ పోరాటయోధుడి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను అని పేర్కొన్నారు. జోహార్ సర్వాయి పాపన్న! అని కేటీఆర్ నినదించారు.

# ముగిసిన పదో తరగతి పరీక్షలు

హైదరాబాద్: హైదరాబాద్: **ఏప్రిల్ 02,**ప్రజావినికిడి:



విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి.టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా.. మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. నేడు సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయి. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.

# మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

**సమయాన్ని పొడిగించిన యాజమాన్యం**



హైదరాబాద్: **ఏప్రిల్ 02,** ప్రజావినికిడి: హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

..........................................................

# ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

**విద్యార్థులను చితకబాదిన పోలీసులు**



హైదరాబాద్: హైదరాబాద్: **ఏప్రిల్ 02,**ప్రజావినికిడి: హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన విద్యార్థులను దొరికినట్లు లాఠీలతో చితకబాదారు. పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

# 'మ్యాడ్' హీరో సంగీత్ శోభన్ తో కొత్త సినిమా ప్రకటించిన మెగా డాటర్ నిహారిక

మెగా డాటర్ నిహారిక కొణిదెల గతేడాది కమిటీ కుర్రోళ్లు సినిమాతో నిర్మాతగా మారిన విషయం తెలిసిందే. తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌లో కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ కుర్రోళ్లు చిత్రం రూ. 50 కోట్ల వసూళ్లు సాధించింది. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమా వస్తోంది. నేడు నిహారిక తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న యువ కథానాయకుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా... సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి దర్శకురాలిగా పని చేశారు. తాజాగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ రూపొందించనున్న ఈ సినిమాతో మానస శర్మ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రానికి మానస శర్మ కథను అందించగా మహేశ్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. మన్యం రమేశ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.





# మిరాయ్‌లో రానా?

గతేడాది సంక్రాంతికి చిన్న సినిమాగా రిలీజైన హను మాన్ మూవీతో ఎవరూ ఊహించని బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నాడు తేజ సజ్జ. ఆ సినిమాతో తేజ క్రేజ్ పూర్తిగా మారిపోయింది. ఒక్కసారిగా అతనికి పాన్ ఇండియా లెవెల్ లో ఫాలోయింగ్ ఏర్పడింది. ఒక్క మాటలో చెప్పాలంటే హను మాన్ సినిమా యంగ్ హీరో తేజ సజ్జ స్థాయిని అమాంతం పెంచేసింది. హను మాన్ తో వచ్చిన క్రేజ్ ను నిలుపుకోవాలనే ఉద్దేశంతో తేజ తన తర్వాతి సినిమాల ఎంపిక విషయంలో ఎంతో ఆచితూచి వ్యవహరిస్తున్నాడు. ప్రస్తుతం తేజ మిరాయ్ అనే సినిమాలో నటిస్తున్నాడు. ముందుగా ఈ సినిమాను చిన్న స్థాయిలోనే మొదలుపెట్టారు. కానీ హను మాన్ తర్వాత తేజ స్థాయి పెరగడంతో సినిమా స్థాయిని కూడా పెంచారు. ! కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ కూడా సూపర్ హీరో సినిమాగానే తెరకెక్కుతుంది. ఈ సినిమాపై ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలున్నాయి. మిరాయ్ లో మంచు మనోజ్ విలన్ పాత్రలో నటిస్తుండగా, ఇప్పుడు ఈ సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. మిరాయ్ లో ఓ క్రేజీ యాక్టర్ యాడ్ అవుతున్నట్టు సమాచారం. అతను మరెవరో కాదు దగ్గుబాటి రానా. మిరాయ్ లో రానా ఓ పవర్‌ఫుల్ పాత్రలో నటించనున్నట్టు చిత్ర యూనిట్ ద్వారా సమాచారం అందుతుంది. ఇప్పుడు రానా చేస్తున్న ఈ క్యారెక్టర్ ను ముందుగా దుల్కర్ సల్మాన్ తో చేయించాలని దర్శకనిర్మాతలు అనుకున్నారట. కానీ ఆయన బిజీగా ఉండి కాల్షీట్స్ ఖాళీగా లేకపోవడంతో ఇప్పుడు ఆ పాత్ర రానా దగ్గరకు వెళ్లినట్టు తెలుస్తోంది. ఈ సినిమాలో తేజ సజ్జకు జోడీగా రితికా నాయర్ నటిస్తుండగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ముందు చిన్న బడ్జెట్ తో మొదలైన ఈ సినిమా ఇప్పుడు తేజ క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ను భారీగా పెంచారని తెలుస్తోంది. ఈగల్ సినిమా తర్వాత కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న సినిమా ఇదే. ఈ సినిమాతో ఎలాగైనా తన సత్తా చాటాలని చూస్తున్నాడు కార్తీక్.



# 'విశ్వంభర' కోసం చిరుసాంగ్

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం నటిస్తున్న చిత్రం 'విశ్వంభర'. బింబిసార ఫేం డైరెక్టర్ వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో చిరు సరసన త్రిష నటిస్తోంది. ఈ మూవీని యూవి క్రియేషన్స్ భారీ ఎత్తున నిర్మిస్తోంది. భారీ అంచనాల మధ్య రూపొందుతున్నఈ సినిమా కోసం మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈక్రమంలో ఓ ఆసక్తికర వార్తా టాలీవుడ్ సర్కిల్లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో చిరుతో ఓ సాంగ్ పాడించేందుకు మేకర్స్ సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే సాంగ్ పాడేందుకు చిరు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. దీనిపై మేకర్స్ త్వరలోనే అధికారిక ప్రకటన చేయనున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో చిరు.. మృగరాజు సినిమాతోపాటు పలు సినిమాలో పాటలు పాడి అలరించారు. చాలా కాలం తర్వాత మరోసారి మెగాస్టార్ తన గాత్రంతో అలరించనున్నారు.



# కథ తప్ప నేనేం పట్టించుకోను: నాని



విజయాల పరంపర కొనసాగిస్తున్న తాను సక్సెస్ ఫుల్ డైరెక్టర్లతోనే చేయొచ్చు, అయితే పరాజయాలు ఎదుర్కొంటున్న దర్శకులతోనూ నటించానని హీరో నాని అన్నారు. కథ నచ్చితే చాలు, మిగతా విషయాలను పట్టించుకోనని ఆయన స్పష్టం చేశారు. హీరోగా, నిర్మాతగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాని, ప్రస్తుతం కథానాయకుడిగా హిట్ 3, ది ప్యారడైజ్ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయన కోర్ట్ మూవీని నిర్మించిన విషయం తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాల గురించి మాట్లాడారు. కథల ఎంపిక విషయంలో తన నిర్ణయాలు చూసి చాలామంది ఆశ్చర్యపోయేవారని అన్నారు. కథల ఎంపికకు ప్రత్యేకంగా ఫార్ములా ఏమీ లేదని, ప్రేక్షకుల కోణంలోంచి చూస్తానని తెలిపారు. తాను నిర్మించిన కోర్ట్ మూవీని థియేటర్‌లో చూడటానికి ఎవరూ రారని, ఇది ఓటీటీ సినిమా అని చాలామంది అన్నారని గుర్తు చేశారు. చిన్న సినిమాలను థియేటర్లలో చూసేందుకు ఎవరు వస్తారని చాలామంది ప్రశ్నించారని, తన కార్యాలయంలో పనిచేసేవారు సైతం సందేహాలు వ్యక్తం చేశారని నాని అన్నారు. అయితే ఎడిటింగ్ రూమ్‌లో సినిమా చూసిన వెంటనే ఇది బ్లాక్‌బస్టర్ అవుతుందని చెప్పానని ఆయన గుర్తు చేసుకున్నారు.

# డ్రాగన్ బ్యూటీ క్రేజ్



ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. %ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహర్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# కమిట్‌మెంట్ అడిగారంటూ ఓపెనైన నటి

టాలీవుడ్ లో వరుస చిత్రాల్లో నటిస్తోంది రెబా మోనికా జాన్. జారుకండి అనే తమిళ చిత్రంతో కెరీర్ ప్రారంభించిన రెబా తెలుగులోను పలు చిత్రాల్లో నటించింది. శ్రీవిష్ణు సమాజవరగమనలో నటించింది. ఇటీవలే మ్యాడ్ స్క్వేర్ లో చిన్న పాత్రలో నటించింది. కానీ పెద్ద ఇంపాక్ట్ చూపించింది. ఈ సందర్భంగా మ్యాడ్ స్క్వేర్ లో అవకాశం కల్పించిన నిర్మాతలు, ఇతర బృందానికి రెబా మోనికా జాన్ అభినందనలు తెలిపింది. %తాజాగా ఓ చాటింగ్ సెషన్ లో కెరీర్ ఆరంభంలో తనకు ఎదురైన కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడి షాకిచ్చింది. అవకాశాల కోసం వెతుకుతున్న క్రమంలో తనను కమిట్ మెంట్ అడిగారని చెప్పిన రెబా.. కొందరైతే డేటింగ్ కి వస్తావా? అని కూడా అడిగినట్టు తెలిపింది. కొందరు ఎలాంటి భయం లేకుండా ఇలాంటివి అడిగేస్తారని తెలిపింది. .. రెబా తనదైన అందం, నటన, అద్భుతమైన స్పీచ్ లతో హృదయాలను గెలుచుకుంటోంది. టాలీవుడ్ కోలీవుడ్ సహా మాలీవుడ్ లోను నటిస్తోంది. రెబా కాస్టింగ్ కౌచ్ అనుభవంపై ఓపెన్ అయిన వీడియో క్లిప్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. ఐదేళ్ల క్రితం మీటూ ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి చాలా మంది కథానాయికలు లైంగిక వేధింపుల గురించి బహిరంగంగా మాట్లాడారు. రెబా మౌనిక ఇప్పుడు ఓపెన్ గా తనకు ఎదురైన వేధింపుల గురించి ప్రకటించింది. అయితే బహిరంగంగా వేదికలపై ఇలాంటి ప్రకటనలు చేసేవారికి ఇటీవల అవకాశాలు తగ్గుతున్నాయ్. అయినా ధైర్యంగా మాట్లాడకపోతే ఎప్పటికీ ఈ పరిస్థితి మారదు.


రెబా మోనికా జాన్.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613